



# జోర్దార్

అవినీతి అంతం - మా పంతం

తెలుగు దినపత్రిక

## ప్రగతి పదములో ఇల్లందకుంట సింగల్ విండోస్ సొసైటీ

సొసైటీ సభ్యుల సహకారంతో ఇల్లంతకుంట మండలం ఇల్లంతకుంట సింగల్ విండో సొసైటీ ప్రగతి పదములో ప్రయాణిస్తుంది. సొసైటీ చైర్మన్ పింగళి రమేష్ ఆధ్వర్యంలో సొసైటీ కార్యవర్గ సభ్యుల సహకారంతో సొసైటీ ముఖ్య కార్యనిర్వాణాధికారి ఆదిత్య ఆధ్వర్యంలో రైతులకు సముచిత సేవలందిస్తూ ఇల్లంతకుంట సింగిల్ విండో ప్రగతి పదములో ముందంజలో ఉంది ఇట్లు చైర్మన్ మరియు పాలక మండలి సభ్యులు ఇల్లంతకుంట సింగల్ విండో సొసైటీ



పింగళి రమేష్

కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్, ఇల్లంతకుంట

సంపుటి :04 సంచిక: 220 పేజీలు :04 ధర :03/- శనివారం 02 ఆగస్ట్ 2025 www.epaperjordartelugudaily.com Teltel01974



# ఎరువుల బ్లాక్ మార్కెటింగ్ను పట్టుకోలేకపోతున్న అగ్రికల్చర్, విజిలెన్స్ అధికారులు???


**రెండు రోజుల్లో కోట్లాది రూపాయల స్టాకును తరలింపు జూలై నెల స్టాక్ వివరాలను విజిలెన్స్ స్పెషల్ అధికారులతో విచారణ చేస్తే కోట్లాది రూపాయల అవినీతి బట్టలు పడే అవకాశం.**


(హైదరాబాద్/కరీంనగర్ జోర్దార్ నిఘా బృందం, ఆగస్టు 2)

జోర్దార్
అవినీతి అంతం - మా పంతం
తెలుగు దినపత్రిక

## కృత్రిమ కొరతతో ఎరువుల దోపిడీకి పాల్పడుతున్న కరీంనగర్ హోల్‌సేల్ డీలర్లు

రైతులను దోచుకుంటున్న లింక్ వ్యాపారం
డిఏపి, పొటాష్, యూరియాలను కొనాలంటే లింకు పేరిట అడ్డగోలు దోపిడీ
కరీంనగర్ గోదాముల్లో




జులై నెలలో కృత్రిమ కొరతను సృష్టించి అడ్డగోలుగా హోల్సేల్ గోదాంలో నిల్వ ఉంచిన అధికారులు జులై 19న జోర్దార్ తెలుగు దినపత్రికలో వార్త రావడంతో తోక ముడిచి తమ అక్రమ నిల్వలను రెండు మూడు రోజుల్లోనే రాత్రింబవళ్లు ఇతర జిల్లాలకు ఇతర మండలాలకు హడావిడిగా తరలించారు. కరీంనగర్లో హోల్సేల్ డీలర్లు చేయని అవినీతి లేదు. కరీంనగర్ జిల్లాలో కృత్రిమ కొరతను సృష్టిస్తూ తమ గోదాముల్లో కోట్లాది రూపాయల నిల్వలను ఉంచుకొని కాటారం, ఉట్నూరు లాంటి మారుమూల ప్రాంతాలకు అమ్ముకొని లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారు. జోర్దార్ తెలుగు దినపత్రికలో జులై 19వ తేదీన యూరియాను బ్లాక్ చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న కరీంనగర్ జిల్లా హోల్సేల్ డీలర్లు అంటూ వచ్చిన వార్తకు తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. హైదరాబాద్ లోనీ తెలంగాణ వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలోని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఎక్కడ స్టాకులు ఉన్నాయో ఎవరి దగ్గర ఎన్ని లక్షల టన్నుల అక్రమ నిల్వలు ఉన్నాయో తెలిసినప్పటికీ జూలై నెల అంతా వారంతా నటించినట్లు రైతు సంఘాల ఆరోపిస్తున్నాయి. కరీంనగర్ జిల్లాలో ఎలాంటి యూరియా లేదని చెబుతూనే జులై నెల 16వ తేదీ నుంచి జూలై నెల 26వ తేదీ వరకు కరీంనగర్లోని హోల్సేల్ డీలర్లు డిస్ట్రిబ్యూటర్లు ఎవరెవరికి ఎన్ని లారీలు పంపారు అనేదానిపై విజిలెన్స్ మరియు వ్యవసాయ శాఖలో క్షుణ్ణంగా విచారణ చేయాలని రైతుల కోరుతున్నాయి. హోల్సేల్ డీలర్ల పట్ల జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఉదాసీనంగా ఉండటం వల్ల రైతులను లింకులు పెడుతూ నిలువున ముంచుతున్నారని ఆరోపణలు ఉన్నాయి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృత్రిమ కొరత సృష్టించే వారిపై దాడులు నిర్వహిస్తామని బహిరంగా ప్రకటించినప్పటికీ కరీంనగర్ జిల్లాలో హోల్సేల్ డీలర్ల పై దాడులు జరగడం లేదని రైతు సంఘాల నేతలు ముఖ్యమంత్రికి వైఎస్ఆర్ శాఖ మంత్రికి ఫిర్యాదు చేశారు. జులై నెల ఒకటో తేదీ నుంచి జూలై నెల 31వ తేదీ వరకు కరీంనగర్ జిల్లాలో జరిగిన హోల్సేల్ డీలర్ల అక్రమ దందా చీకటి దందాపై సిట్టింగ్ జడ్జి లేదా ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో సమగ్ర విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠ్ణ చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# అనర్హులకు రేషన్ కార్డ్..?

**పేదలు ఎదురు చూస్తుంటే, సంపన్నులకు బియ్యం ప్రభుత్వ ఉద్యోగులు, సింగరేణి సిబ్బందికి కూడా కార్డులు జాబితాలో కనిపించని అర్హులైన కుటుంబాలు ధనికుల ఇంట్లో బందీ అయిన రేషన్ కార్డ్**






జోర్దార్ తెలంగాణ బ్యూరో, ఆగస్టు 2

పేదలకు అన్నపూర్ణగా నిలవాల్సిన రేషన్ కార్డు పథకం ఇప్పుడు ధనికుల కబంధంలో చిక్కుకొని అసలు సిసలైన ఉద్దేశ్యాన్ని కోల్పోతోంది. మధ్యతరగతి, బీద, బస్తీ ప్రజలకు ఉండాల్సిన ఈ పథకం, క్షేత్ర స్థాయిలో అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ పెద్దల అహంకార దృష్టి కారణంగా పక్కదారి పడుతోంది. అర్హులైన కుటుంబాలకు ఆహార భద్రత కల్పించాలనే మానవతా దృక్కోణంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రేషన్ కార్డుల పంపిణీకి కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. నిజమైన అర్హులెవరూ వెనుకబడరాదనే ఉద్దేశంతో పథకం రూపొందించబడింది. అయితే, అమలు దశలో జరిగే అవకతవకలు పథకాన్ని అడ్డగోలుగా మలుస్తున్నాయి. పలు జిల్లాలలో సర్వే నిబంధనలను పక్కనబెట్టి, బలమైన ఆర్థిక స్థితి గల కుటుంబాలకు కూడా రేషన్ కార్డులు జారీ అవుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ రంగంలో ఉన్నత జీతాలు పొందేవారు, సింగరేణి వంటి రంగాల్లో పనిచేసే సిబ్బంది అర్హులుగా చూపించుకొని కార్డులు తీసుకుంటున్నారు. అలాగే అధికార పార్టీకి చెందిన వాళ్లం కాబట్టి ఏం చేసినా ఎవ్వరూ అడగరన్న ధైర్యం కొందరు నాయకుల్లో పెరిగిపోతోంది. వారితో కలసిపోయిన స్థానిక అధికారులు కూడా పట్టింపులేని విధంగా కార్డుల జాబితాలను ఖరారు చేస్తున్నారు. ఈ అత్యుత్సాహం వల్ల ప్రభుత్వ సంకల్పం నీరుగారిపోతోంది. అర్హులైన కుటుంబాలకు కార్డులు రాకుండా, ధనికులు రేషన్ దుకాణాల ముందు నిలబడి బియ్యం తీసుకెళ్తున్న దృశ్యాలు ప్రజల్లో ఆగ్రహం రేపుతున్నాయి. ఇది కేవలం పథకం దుర్వినియోగమే కాక, ప్రజా ధనాన్ని అనవసరంగా వృథా చేయడమే అవుతోంది. అర్హులకే రేషన్ కార్డులు అందే విధంగా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యార్థులకు స్కూలు బ్యాగుల పంపిణీ

**విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి లిప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాస్**

(హసన్ పర్తి జోర్దార్ ప్రతినిధి ఆగస్టు2)




హసన్ పర్తి మండల భీమారం ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి 8వ తరగతిచదువుతున్నవిద్యార్థులకుహైదరాబాదుకు చెందిన మార్క సురేష్ ,మార్క నవత పాఠశాలలోని విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీ చేశారు.మార్క సురేష్ సివిల్ ఇంజనీర్ గా హైదరాబాద్ పట్టణంలో పనిచేస్తున్నాడు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఇంజనీరుగా ఎదిగానని, విద్యార్థులందరూ చదువును నిర్లక్ష్యం చేయకుండా ఉండాలని, భవిష్యత్తులో గొప్ప స్థాయిలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాస ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల అవసరాలను తీర్చడానికి తాము కృషి చేస్తున్నామని పాఠశాల ఉపాధ్యాయులు,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడంతో పాటు వారి ఇతర సదుపాయాలను కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ, భవిష్యత్తులో గొప్ప లక్ష్యాలను ఎంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ బైరాన్ పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీధర్ ,సరోజ, సల్మాసుల్తానా, మస్రత్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉన్నతాధికారులారా! జర సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాల పై దృష్టి సాధించండి సార్.

**అవినీతి అక్రమాలకు పాల్పడుతూ, నియంతలాగా ప్రవర్తిస్తున్న ప్రిన్సిపాల్ చింత శారదను, కాలేజీ హాస్టల్ చీఫ్ వార్డెన్, నాగమ్మ లపై, విచారణ జరిపించి, వెంటనే పదవుల నుండి తొలగించాలి.**

(కొత్తగూడెం జోర్దార్ నిఘా బృందం)




ఎంతో ప్రాచుర్యం పొందిన సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొత్తగూడెంలోని సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల, సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువై, కళాశాల అధికారినీల పనితీరు పట్ల కళాశాల సిబ్బంది, విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు జోర్దార్ నిగా బృందం గుర్తించింది.

కళాశాల ప్రిన్సిపాల్ చింత శారద, వార్డెన్ నాగమ్మలు, ఒక్కటై, వారి మాట వినని విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను, సిబ్బందిని, తీవ్ర ఇబ్బందులకు, వేధింపులకు గురి చేస్తున్నారు, కళాశాలలో ఏదైనా కార్యక్రమం నిర్వహించాలంటే పై అధికారుల అనుమతి తీసుకొని చేయాలని నిబంధనలు ఉన్నా, నిబంధనలను తుంగలో తొక్కి విచ్చలవిడిగా విద్యార్థుల నుండి డబ్బులను వసూలు చేస్తూ, ఆమెకు తోచిన విధంగా ఖర్చు చేస్తున్నారని, వీరిని ప్రశ్నించే నాధుడే లేదని, ఫలితంగా వీరు ఆడింది ఆట, పాడింది పాటగా కొనసాగు తున్నట్లు తెలిసింది.

ఉదాహరణకు... కళాశాల 50 సంవత్సరాల వసంత వేడుకలు పేరుతో విద్యార్థినీల వద్దనుండి నిరుపేద తల్లిదండ్రులు చెల్లించిన ఫీజులతో, విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసి, స్వాహా చేసినట్లు తెలిసింది, కొత్త కోర్సులకు పర్మిషన్ల పేరుతో, సైన్స్ ఫెయిర్ల పేరుతో, అధికారుల పర్యవేక్షణ పేరుతో, విచ్చలవిడిగా ఖర్చులు చేశారనే ఆరోపణలున్నాయి, వారు విడుదల చేసిన ఖర్చుల నివేదికలే, నిధులను స్వాహా చేసినట్లు తెలియపరుస్తున్నాయి.

ఉదాహరణకు... 80 మంది భోజనాలకు 40 వేల రూపాయలు ఖర్చయినట్లు బిల్లులు పెట్టారని, ఎలా అవుతాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇక ప్రిన్సిపల్ శారద చేస్తున్న అరాచకాలు చూస్తే, ఆడవాళ్ళకే కాదు, మగ వారికి సైతం భయమేయక తప్పదు, డిగ్రీ కాలేజీలో గత సంవత్సరం క్యాంటీన్ నడుపుకునే వృద్ధ మహిళ విజిలెన్స్ విభాగానికి చింత శారదాపై, లంచంగా డబ్బులు అడిగిన విషయమై రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన, ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పైగా క్యాంటీన్ సవ్యంగా నడవాలంటే 50 వేలను అడుగకూడదని మహిళను బెదిరింపులకు గురి చేసినట్లు తెలిసింది.

గత ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గా పనిచేసిన గుండా శ్రీనివాస్, ఆమె చేసిన, అవినీతికి పాల్పడ్డ రసీదుల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవలసిన శ్రీనివాస్, సైతం ఆమెతో కుమ్మక్కై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, అందులో భాగమేనని పలువురు అంటున్నారు.

ఏది ఏమైనా, కళాశాల సిబ్బందిని, విద్యార్థులను, ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా, అక్రమాలకు పాల్పడుతూ, అడ్డగోలుగా ఖర్చులు చేస్తూ, దొంగ బిల్లులు పెడుతూ, లక్షలాది రూపాయల అవినీతి, అక్రమాలకు పాల్పడిన, ప్రిన్సిపాల్ ????చింత శారద, చీఫ్ వార్డెన్ నాగమ్మ, గుండా శ్రీనివాసులపై విజిలెన్స్ విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని, వారి స్థానంలో కొత్తవారిని నియమించాలని పలువురు కోరుతున్నారు.

సింగరేణి సి అండ్ ఎండి గా కొనసాగుతూ, నీతికి, నిజాయితీకి, మారుపేరుగా నిలిచిన బలరాం, నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ పా, గౌతం పొట్రు, అధికారులు వెంటనే సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల వ్యవహారంపై విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించి, వారిని విధుల నుండి తొలగించాలని, తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్, డిమాండ్ చేశారు.

# పదవీ విరమణ పొందిన సి.వి.వి.ఎస్.మూర్తి

భద్రాద్రి ఆగస్టు 1 జోర్ధార్ ప్రతినిధి




సింగరేణి సంస్థ పర్సనల్ డిపార్ట్మెంట్ లో 36 సంవత్సరాలపాటు, పని చేసి ప్రస్తుతము పిఎం వింగ్ నందు పర్సనల్ మేనేజర్ గా పనిచేస్తూ శుక్రవారం రోజు పదవీ విరమణ పొందిన సి.వి.వి.ఎస్.మూర్తి ని పలు విభాగాల అధికారులు, సిబ్బంది,కొనియాడుతూ, పుష్పగుచ్చాలతో,శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యతోనే తరాల తలరాత మారుతుంది

**ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశంలో నోముల శ్రీనివాసరెడ్డి**

**భీమదేవరపల్లి జోర్దార్ విలేఖరి ఆగస్టు 2 :**



భీమదేవరపల్లి ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేసిన నోముల శ్రీనివాసరెడ్డి ఉద్యోగ విరమణ సమావేశాన్ని విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎఫ్ఏసీ హెచ్ఎం శ్రీకాంత్ మాట్లాడుతూ.. సన్మాన గ్రహీత శ్రీనివాసరెడ్డి సేవలను కొనియాడారు. బోధనలో డిజిటల్ పరిజ్ఞానంలో వారి అనుభవాలు పాఠశాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎంఈఓ రామ్ కిషన్ రాజు మరియు డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యారంగం క్షీణిస్తున్న ప్రస్తుత దశలోనూ అత్యుత్తమ బోధనతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న శ్రీనివాసరెడ్డి సేవలు అమూల్యమైనవని తెలిపారు. గత పాఠశాలలో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది వారు జీవితంలో స్థిరపడేలా కృషి చేసినందుకు అభినందనలు తెలిపారు. వృత్తి జీవితంలో చివరి పని దినం రోజున సైతం స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని సేవలు అందించిన ఆయన వృత్తి నిబద్ధతను కొనియాడారు. కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మరియు సన్మాన గ్రహీత కు సమీప బంధువైన రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బావ శ్రీనివాసరెడ్డి విద్యా రంగంలో ఉత్తమ బోధనతోపాటు తమ కుటుంబంలో సైతం మంచి విలువలతో ఉన్నత ప్రమాణాలను పాటించారని పేర్కొన్నారు. కొత్తపల్లి ఉన్నత పాఠశాల పీఈటి మేడం రాజేశ్వరి శ్రీనివాసరెడ్డి సేవలపై కవిత చదివి వినిపించారు.

సమావేశంలో పాల్గొన్న పొత్కపల్లి పాఠశాల పూర్వ విద్యార్థి శనిగరం రాంచందర్ మాట్లాడుతూ.. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన తాను ఉపాధ్యాయుల సహకారంతో ఎదిగి ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ లో ఇంజనీర్ గా పనిచేస్తున్నానని , ఉపాధ్యాయుల సేవలు పొంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మరొక పూర్వ విద్యార్థి వెంకటస్వామి మాట్లాడుతూ.. సార్ నేర్పిన పాఠాలతో తాను స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించానని పేర్కొన్నారు.

సన్మాన గ్రహీత నోముల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. సుదీర్ఘ వృత్తి జీవితంలో విద్యారంగంలో ఎగుడు దిగుడులు ఎన్నింటినో చూసానని , ప్రస్తుత ప్రభుత్వ విద్యా రంగం నిర్జీవంగా మారిపోయిందని, నిరుపేద పిల్లలు మరింత శ్రమించి విద్యలో రాణించి ఉన్నత స్థానాల్లో నిలబడాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తి జీవితం నుండి విరమణకు చిహ్నంగా పాఠశాల అందజేసిన డిజిటల్ స్టైలస్ (పెన్) ను హెచ్ఎం శ్రీకాంత్ కు తిరిగి అందజేస్తూ ఉద్వేగానికి లోనయ్యారు.

అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ప్రదీప్ ,సుధారాణి ,రాజేంద్రం మహంకాళి, శ్రీధర్ రెడ్డి, ఝాన్సీ, మోహన్, ఉమా, దుర్గయ్య లు విద్యార్థులతో కలిసి ఉద్యోగ విరమణ పొందిన శ్రీనివాస రెడ్డిని శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీత విద్యార్థులందరికీ ఆంగ్ల డిక్షనరీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల బోధకులు రాజేంద్రం వ్యాఖ్యాతగా వ్యవహరించి అందరిని ఆకట్టుకున్నారు.

ఈ కార్యక్రమంలో పిఆర్టియు నాయకులు పత్తి రాజేందర్ రెడ్డి డిటిఎఫ్ నాయకులు నవీన్, దాసరి రవీందర్, విశ్రాంత ఉపాధ్యాయులు రాజేశ్వరరావు సమ్మి రెడ్డి మరియు ఎమ్మార్సీ సిబ్బంది రాజన్ నాయక్, శ్రీకాంత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రతి శుక్రవారం దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

ఈ వారం 24 వ శుక్రవారం,తేది: 01-8-2025 రోజున అన్న ప్రసాద వితరణ చేసినవారు.

గోనెల ప్రవళిక జన్మదినం సందర్భంగా పెద్దమ్మతల్లి ఆలయ కమిటి చైర్మన్ , అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు అయినవారి తండ్రి గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ తన పెద్దకూతురు ప్రవళిక జన్మదినం సందర్భంగా ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేస్తూ ఇక్కడ స్వయంభూ వెలసిన శ్రీ పెద్దమ్మతల్లి భక్తుల కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా కొలవబడుతుందని,

పర్యావరణాన్ని రక్షించే దిశగా ఇక్కడ ఎలాంటి పేపర్ ప్లేట్లు గాని, డిస్పోజల్ గ్లాసులు గాని వాడకుండా మోదుగాకుల ఇస్తార్లలో భోజనం వడ్డిస్తూ పర్యావరణాన్ని రక్షిస్తున్నామని తెలియజేశారు.

ఈ చక్కటి కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి మాకు సహకరించాలని కోరినారు.

అనంతరం గణేష్ కళాబృందం వారి ఆధ్వర్యంలో రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు భజన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ ,గణేష్ కళాబృందం అధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రధాన కార్యదర్శి పూదరి సమ్మయ్య , అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి సభ్యులు బండారిసందీప్,సందిచంద్రారెడ్డి, కర్రెస్వామి, కోశాధికారి పూదరి రమేష్,దరిపెల్లి మురళి,

అంకతి వేణు,కర్రె వెంకట నర్సయ్య(డీలర్) కర్రెలింగయ్య,గోనెల మొండయ్య,నల్లవెల్లి భవాని శంకర్ ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో... నర్సరీకి 2.5 లక్షల ఫీజా..!

**హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి, ఆగస్టు 2**

హైదరాబాద్ నగరంలో మరోసారి ప్రైవేట్ పాఠశాలల దోపిడీ వీరంగం బయటపడింది. నర్సరీ తరగతికి ఏకంగా రూ.2,51,000 వసూలు చేస్తున్న ఓ ప్రైవేట్ స్కూల్ వ్యవహారం ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపుతోంది. విద్యను సేవగా కాక, వ్యాపారంగా మార్చేసిన స్కూల్ యాజమాన్యాలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం తాజాగా వెలుగులోకి వచ్చింది. ధర్మ పార్టీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకురాలు అనురాధ తివారీ ఈ ఘటనను వెలుగులోకి తెచ్చారు. స్కూల్ ఫీజుల వివరాలతో కూడిన ఓ ఫోటోను ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, అది కాస్తా వైరల్‌గా మారింది. అందులో చూపిన వివరాలను చూసిన నెటిజన్లు ఒకింత దిగ్భ్రాంతికి గురవుతున్నారు.




**New Admissions**
**(Academic Year 2025–2026)**

CLASS: NURSERY

| Fee Heads | Reg./Admn. I Instl | June I Instl | Sept II Instl | Dec IV Instl | Yearly Total |
|---|---|---|---|---|---|
| Tuition Fee | 47750.00 | 47750.00 | 47750.00 | 47750.00 | 191000.00 |
| Admission Fee | 5000.00 | | - | - | 5000.00 |
| Initiation Fee | 11250.00 | 11250.00 | 11250.00 | 11250.00 | 45000.00 |
| Caution Deposit (Refundable) | 10000.00 | - | - | - | 10000.00 |
| Total: Rs. | 74000.00 | 59000.00 | 51350.00 | 23180.00 | 251000.00 |

CLASS: I & PPII

| Fee Heads | Reg./ Admn. I Instl | June I Instl | Sept II Instl | Dec IV Instl | Yearly Total |
|---|---|---|---|---|---|
| Tuition Fee | 53160.00 | 57865.00 | 57865.00 | 57865.00 | 212400.00 |
| Admission Fee | 5000.00 | - | - - | - | 5000.00 |
| Initiation Fee | 11250.00 | 11250.00 | 11250.00 | 11250.00 | 45000.00 |
| Caution Deposit (Refundable) | 10000.00 | - | - | - | 10000.00 |
| Total: Rs. | 84158.50 | 69115.00 | 69115.00 | 69115.00 | 281460.00 |

CLASS: III to V

| Fee Heads | Reg./ Admn. I Instl | June I Instl | Sept II Instl | Dec IV Instl | Yearly Total |
|---|---|---|---|---|---|
| Tuition Fee | 57865.00 | 65590.00 | 65590.00 | 65590.00 | 262350.00 |
| Admission Fee | 5000.00 | - | | - | 2633.00 |
| Initiation Fee | 11250.00 | 11250.00 | 11250.00 | 11250.00 | 45000.00 |
| Caution Deposit (Refundable) | 10000.00 | - | - | - | 32238.00 |
| Total: Rs. | 91840.00 | 76840.00 | 76840.00 | 7683.00 | 322250.00 |
| Total: Rs. | 91840.00 | 78684.00 | 76840.00 | 7683.00 | 322350.00 |

**ఏబీసీడీ నేర్పించేందుకే లక్షల రూపాయల ఫీజా?**

నర్సరీ పిల్లలకు బేసిక్ ఏబీసీడీలు, రైమింగ్ రైమ్స్, డ్రాయింగ్స్ బోధించడానికే నెలకు రూ.21,000 వసూలు చేయడమా? ఇది ఏ స్థాయిలో న్యాయంగా భావించాలి? అని అనురాధ తివారీ ప్రశ్నించారు. ఇది విద్యా వ్యవస్థను సంపూర్ణంగా కమర్షియల్ చేసేయడమేనని మండిపడ్డారు.

ఆ ఫోటోలో పేర్కొన్న వార్షిక ఫీజుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నర్సరీ: ?2,51,000, ప్రీ-ప్రైమరీ 1,2: ?2,42,700, 1, 2 తరగతులు: ?2,91,460, 3, 4 తరగతులు: ?3,22,350. వార్షిక ఫీజులే కాకుండా, ఇతర చార్జీల పేరుతో మిగతా ఖర్చులు కలిపితే మొత్తం ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఇదేంటో అర్థం కావడం లేదని పలువురు నెటిజన్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై పలువురు నెటిజన్లు మండిపడుతున్నారు.

**ప్రభుత్వం స్పందించాలంటూ డిమాండ్**

ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలి, ఫీజులపై సాధారణ గరిష్ట పరిమితి విధించాలి, లేదంటే ఇటువంటి విద్యా దోపిడీలు మరింత పెరిగే ప్రమాదం ఉందని విద్యా వేత్తలు హెచ్చరిస్తున్నారు. ఒక వర్గం పేరుతో మరో వర్గాన్ని నిలబెట్టే విధంగా, భవిష్యత్తును నిర్వచించే విద్యను ఇలా వాణిజ్య వస్తువుగా మార్చటం అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కారు ట్రాక్టర్ డీ ఇద్దరికి గాయాలు

**జోర్దార్ ముత్తారం ప్రతినిధి ( ఆగస్టు)02**



పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ ఖమ్మంపల్లి ప్రధాన రహదారిపై రాత్రి సమయంలో రెండు వాహనాలు ఎదురుఏదురుగా ఢీకొన్నాయి ఈ ప్రమాదంలో కారులో ఉన్న బ్రాహ్మణపల్లికి చెందిన అంబాల రాజకుమార్ తండ్రి సమ్మయ్య,కట్కూరి వంశీ ఇద్దరు గాయాల పాలయ్యారు ఈ ప్రమాదంలో అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన తోడేటి శశి కుమార్ ట్రాక్టర్ ముందు చక్రంపూర్తిగా విరిగిపోయింది అలాగే కారు ముందు భాగం చాలావరకు పాడైపోయింది. ఈ ప్రమాదం వాహనాలు అతివేగంగా నడపడంవల్ల జరిగిందని కొత్తగా నిర్మిస్తున్న రోడ్డు కావడంతో వాహనదారులు కొంచెం నెమ్మదిగా వెళ్లాలని ప్రజలకు పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**సిబ్బందిని హెచ్చరించినజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.**

**మంచిర్యాల జోర్దార్ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 2.**



ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.

శుక్రవారం జైపూర్ మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి, వర్షాకాలంలో ఆసుపత్రి పరిసరాలు, పిచ్చి మొక్కలతో ఉండకుండా శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.

అనంతరం రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరుపై ప్రశ్నించారు, వివిధ జబ్బులతో ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలనుండి సిబ్బందిపై ఫిర్యాదు వస్తే, చర్యలు తప్పవని హెచ్చరించారు.

# దేవదాయ శాఖ డైరెక్టర్ ను కలిసిన పెద్దమ్మతల్లి పాలకమండలి

**కొత్తగూడెం ఆగస్టు 1 జోర్ధార్ ప్రతినిధి**

పాల్వంచ పెద్దమ్మతల్లి దేవాలయ పాలకమండలి సభ్యులు, ఈఓ తో కలిసి దేవదాయ శాఖ డైరెక్టర్ ను వినతిపత్రం ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, సిబ్బంది వేతనాల పెంపుతో పాటుగా అదనపు సిబ్బంది నియామకం తదితర అంశాలతో కూడిన వినతి పత్రం అందించిన పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు పలు అంశాలపై దేవాదాయ డైరెక్టర్ తో చర్చించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ను పాలకమండలి సభ్యులు, ఈఓ శాలువాతో సత్కరించి ఆలయ జ్ఞాపికను అందించారు. పాలకమండలి చైర్మన్ వెంట ఆలయ ఈఓ రజని, పాలకమండలి డైరెక్టర్లు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవ్ గాని పాపారావు,పాల్గొన్నారు.



# బాధ్యత కుటుంబానికి సిరికొండ పరామర్శ.

**టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి, ఆగస్టు 2**



టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన తిప్పనవేణి పోషాలు ఇటీవల ఎమ్మెల్సీ సరికొండ మధుసూదనాచారి సహకారంతో నిమ్స్ ఆస్పత్రిలో గుండె చికిత్స చేసుకొని ఆరోగ్యంతో ఇంటికి రాగా, శుక్రవారం ఎమ్మెల్సీ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, పోశాలు ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోశాలు కుటుంబ సభ్యులు, ఆపరేషన్ కోసం ఎల్ఓసి ద్వారా ఆర్థిక సాయం అందించడం పట్ల మధుసూదనాచారికి కృతజ్ఞతలు తెలిపారు. టేకుమట్ల మండలానికి పరామర్శ కోసం మధుసూదనాచారి వచ్చాడని విషయాన్ని తెలుసుకున్న మండలంలోని ఉద్యమకారులు, అభిమానులు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో టేకుమట్ల చేరుకొని, మీ పాలనలో టేకుమట్ల మండల కేంద్రంగా ఏర్పడడంతో పాటు అనేక గ్రామపంచాయతీల నుంచి వేల కోట్లతో అభివృద్ధి చేశారని, ప్రస్తుతం రాజకీయ నాయకులు లబ్ధి పొందుతున్నారు తప్ప గ్రామాల అభివృద్ధి చెందడం లేదని, అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని, మళ్లీ మీరే రావాలని, మీరు వస్తేనే భూపాలపల్లి అభివృద్ధి బాటలో ప్రయాణిస్తుందని కోరారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ, ఎవరు అధైర్య పడవద్దని రాబోయేది బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వమేనని, నేను నియోజకవర్గాన్ని వదిలిపెట్టేది లేదని ప్రతి ఒక్కరికి తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. కార్యకర్తలు, ఉద్యమకారులు జండా కోసమే పని చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొడ్డు సదానందం, టౌన్ ప్రెసిడెంట్ నిర్మల స్వామి, సీనియర్ ఉద్యమ నాయకుడు ఆకోజు వరద చారి, బొల్లు రమణారెడ్డి, గట్టు రవి, మాదారపు కుమారస్వామి, అభి రాజు, సురేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య శాస్త్రాల తిరుపతి, ప్రభాకర్ రావు యువజన నాయకులు తోట సాగర్, జక్కుల కిరణ్, రంజిత్, గురుకుంట్ల కిరణ్ కుమార్, మల్లికార్జున్, అచ్చ లచ్చయ్య, తుమ్మల నాగరాజు, ఎల్లస్వామి, ప్రభాకర్, బంజల శీను, నిమ్మల రాజు తదితరులు పాల్గొన్నారు.

# తాను మరణిస్తూ... ఆరుగురికి పునర్జన్మ

**అవయవ దానంపై అవగాహన సంస్మరణ సభ**

**మొగుళ్ల పల్లి చప్రతినిధి**





జయశంకర్ భూపాలపల్లిజిల్లా మొగుళ్ళ పల్లి మండలం . ఆకినపల్లి వాసి బండి కిరణ్ జూలై 27 నబీపీ పెరిగి కింద పడి తలకు గాయం నకు గురి కాగా చికిత్స నిమిత్తం హైదరాబాద్ ప్రయివేట్ హాస్పిటల్ లో చేరి,చికిత్స పొందుతూ." బ్రెయిన్ డెత్ కాగా" పుట్టడు దుఃఖములో ఉన్న తల్లిదండ్రులు సుదర్శన్ గౌడ్ జీవన్ దాన్ ప్రభుత్వ సంస్థ వైద్యులు,సిబ్బంది, కౌన్సిలింగ్ చేసి, అభాగ్యుల రక్షణ నిమిత్తం అవయవ దానం చేయండి అని కోరగా.. మృతుని కాలేయము ' రెండు కిడ్నీలు ఊపిరితిత్తులు దానం చేయడం తో 6 ఆరుగురికి పునర్జన్మ నిచ్చినవాడైనాడు. శుక్రవారం జరిగిన దశ దిన కార్యక్రమం సందర్భంగా, తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి ఇంటి యందు సంస్మరణ సభ నిర్వహించి, ఆరుగురు అభాగ్యులకు ప్రాణం పోసిన మృతుడి ఆత్మశాంతికై అందరూ మౌనం పాటించి,శ్రద్ధాంజలి నివాళులు అర్పించి, జోహార్లు చెప్పడం జరిగింది. అవయవ దాన త్యాగం చేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపి,శాలువాతో సత్కరించి, అవయవ దాన అభినందన పత్రం ఇవ్వనైనది

ఈ కార్యక్రమంలో బంధుమిత్రుల కు అవయవ దానం పై అవగాహన కల్పించనైనది. బంధుమిత్రులు పాల్గొన్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పెల్లి ఉపేందర్ రెడ్డి ,ఉపాధ్యక్షులు మునగాల పద్మ,వరంగల్ జిల్లా అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు పరికిపండ్ల వేణు , రాష్ట్ర ఉపాధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి చంద్ర మౌళి పాల్గొని అవగహన కల్పించారు .

# సత్వర వ్యాధి నిర్ధారనే, క్షయ వ్యాధి నివారణకు మార్గం.

**జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్.**

**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి: ఆగస్టు 2.**



క్షయవ్యాధిని మొదట్లోనే నిర్ధారించిన్నట్లయితే, నయం చేయడం ఎంతో సులభమని, జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి, డాక్టర్ సుధాకర్ నాయక్ అన్నారు.
గురువారం బెల్లంపల్లి పట్టణంలోని కాల్ టెక్స్ ఏరియాలో, ఇంటిగ్రేటెడ్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆయన, వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలతో మాట్లాడుతూ, రెండు వారాలకు పైగా దగ్గు తో బాధపడుతుంటే క్షయవ్యాధిగా అనుమానించాలని, జిల్లాలో ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తారని, క్షయవ్యాధిగా నిర్ధారణ జరిగితే, ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తి అయ్యేవరకు ప్రతి నెల 1000 రూపాయల పోషణ భత్యాన్ని అందిస్తారని తెలిపారు.
క్షయ వ్యాధి విషయంలో గతంలో లాగా భయపడాల్సిన అవసరం లేదని, మందులతో వ్యాధిని నయం చేయొచ్చని అన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతం

**(భద్రాద్రి ఆగస్టు1( జోర్దార్ ప్రతినిధి)**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ లో తల్లి పాల వారోత్సవాలను, వేపలగడ్డ గ్రామంలో,శుక్రవారం ఐసీడీస్ కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్టు సూపర్వైజర్, పీవీ రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 1నుండి 7వరకు,తల్లిపాలువారోత్సవాలు జరుపుకుంటారని, స్థానిక ప్రజలకు అవగాహన నిమిత్తం,ర్యాలీని గ్రామంలో నిర్వహించారు. బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా, తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం అని, అమ్మపాలు అమృతం నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి, తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయి. ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయిఅన్నారు .తల్లి పాలల్లో పలు రకాల పోషకాలుంటాయని , శిశువు ఎదుగుదలకు ఉపకరిస్తాయి అన్నారు.
ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లనిర్మల,శారద,కళావతి,పద్మ,మాధవి, సరస్వతి, అనిత, సరోజ, హేమలత, వీరమ్మ, రుక్మిణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా క్రాంతి మండల సమైక్య ఎపియంను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి, ఆగస్టు 2**



టేకుమట్ల మండల నూతన మండల సమైక్య ఏపిఎంగా ఎన్నికైన చిలువేరు మంజులను సన్మానించిన మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నిరుపేద మహిళ సంఘాలను ఆర్థికంగా ఎదిగే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నా%శీ%పెల్లి వీరేశం, మండల ఉపాధ్యక్షుడు మాధం కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి పోన్నం సాంబయ్య, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, బోనగిరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జి త్రీ, ఏపీఏ ఏరియాలో పర్యటించిన కేంద్ర పర్యావరణ అడ్వైజర్, శాస్త్రవేత్త కె.తరుణ్ కుమార్

**పర్యావరణాన్ని కాపాడడానికి తగిన చర్యలు తీసుకోండి.**

**రామగిరి జోర్దార్ ప్రతినిధి.**



గనుల విస్తరణలో పర్యావరణాన్ని కాపాడడానికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వ పర్యావరణ అడ్వైజర్, శాస్త్రవేత్త హైదరాబాద్ రీజియన్ కె.తరుణ్ కుమార్ అన్నారు.
శుక్రవారం ఆయన రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో పర్యటించారు. ముందుగా జి.ఎం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ బానోత్ సైదులు లతోపాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ గనులలో, ఏరియాలో పర్యావరణాన్ని కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి వివరించారు. అనంతరం రామగుండం కోల్ మైన్ ఏర్పాటు కోసం సర్టిఫైడ్ కాంప్లాన్స్ రిపోర్టు లో భాగంగా జీడీకే-10 ఇంక్లైన్, అడ్రియాల లాంగ్ వాల్, ఓ.సి.పి-2 ఉపరితల గనులను సందర్శించి గనుల విస్తరణలో పర్యావరణాన్ని కాపాడేందుకు చేస్తున్న పనులను పరిశీలించారు.
అడ్రియాల లాంగ్వల్ గని ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం యం. రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి. హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, కె.జనార్ధన్, ఎన్విరాన్మెంటల్ డి.జి.యం పి.రాజారెడ్డి, ఏరియా సర్వే అధికారి జనార్ధనరెడ్డి, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, మేనేజర్లు కె.వి.రామరావు, సునీల్ కుమార్, సుధాకర్, అధికారులు కిషన్, రవికిరణ్, సురేష్, మేఘన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అధికారిక ఉత్తరం లేకుండా ఎఫ్ఆర్ఎస్ ఏ విధంగా అమలు చేస్తారు

**- టీజి టీటీఫ్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రవీందర్ జాదవ్**

**అదిలాబాద్ జోర్దార్ ప్రతినిధి.**



ఉపాధ్యాయుల ముఖ ఆదారిత గుర్తింపు హాజరు తీసుకోవడానికి అధికారిక ఉత్తర్వులు జారీ చేయకుండా డిఇఓ లకు మౌఖిక ఆదేశాల ద్వారా అమలు చేయాలని కోరడం అసమంజసమని, ప్రభుత్వం దానిపై అధికారిక ఉత్తర్వులు జారీ చేసిన తరువాతనే ముఖాదారిత గుర్తింపు హాజరు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు ఉపాధ్యాయుల ముఖ ఆదారిత హాజరు పై ఏవిధంగా శ్రద్ధ చూపిస్తున్నారో అదే విధంగా పాఠశాలల్లో మౌళిక వసతులపై కూడా అదే శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. ఇకపై ఉపాధ్యాయులకు రావాల్సిన ప్రయోజనాలపై కూడా ఇదే విధానాన్ని అవలంబించాలని లెని పక్షంలో లేకుండా ఉపాధ్యాయుల శక్తి ఏమిటో తెలుస్తుందని ఆయన తెలిపారు. విద్యాశాఖలో ఇష్టరాజ్యంగా ఆదేశాలు ఇస్తూ గందరగోళమైన పరిస్థితిని సృష్టిస్తున్నారని ఇది అవాంఛనీయమని ఆయన విమర్శించారు. ఎఫ్ ఆర్ స్ అమలు కోసం ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని లేని పక్షంలో మొబైల్ డాటా కొనుగోలుకు ప్రతి ఉపాధ్యాయునికి సంవత్సరానికి ఐదు వేల రూపాయలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అత్యంత కీలకమైన విద్యాశాఖకు మంత్రి లేకపోవడం దురదృష్టకరమని ముఖ్యమంత్రి తక్షణమే విద్యాశాఖకు మంత్రి నియమించాలని లేనిపక్షంలో విద్యా వ్యవస్థ తీవ్రమైనటువంటి నష్టాన్ని చవి చూడవలసి వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## బోనాలు తెచ్చాము ఓయమ్మా



కోటికోటి దండాలు మా పెద్దమ్మ తల్లి
శతకోటి దండాలు మా పోచమ్మ తల్లి

బోనాలు తెచ్చాము ఓయమ్మా
మము సల్లంగా దీవించు మాయమ్మ

కరువు కాటకాలు లేకుండా మమ్ములను
కాపాడవమ్మాజి
సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మమ్ములను
కాపాడవమ్మా

అహంకార అంధకారంతో విర్రవీగే దుష్టులకు
జ్ఞానజ్యోతిని హృదిలో వెలిగించవమ్మా
మా అంతరంగం నిండా నీవే కోలువై ఉన్నవమ్మా

మా ధైర్యదీపికవు నీవమ్మ
శక్తిరూపమే నీవమ్మ

ఈ శ్రావణ మాస బోనాల పండుగ మీ జీవితంలో వెలుగులు నింపాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు బోనాల పండుగ శుభాకాంక్షలు.

మంజుల పత్తిపాటి
చరవాణి :-9347042218

## మోడల్ స్కూల్ లో పిజిటి ఇంగ్లీష్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

జోర్ధార్ ముత్తారం ప్రతినిధి (ఆగస్టు)02

పెద్దపల్లి జిల్లాముత్తారం మండలంలోని దర్యాపూర్ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో పిజిటి ఇంగ్లీష్ పోస్టు భర్థికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ తెలిపారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పనిసరిగా ఇంగ్లీషులో పీజీ, బీఈడీ అర్హత కలిగి ఉండాలని అన్నారు.అర్హత,ఆసక్తి గల అభ్యర్థులు వారి బయోడేటా సమర్పించాలని డెమో తరగతి ఇవ్వాల్సి ఉంటుందన్నారు.ఈ నెల నాలుగో తేదీ లోపు అర్హత ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకోవాలని పూర్తి వివరాల కొరకు ప్రిన్సిపల్ సంతోష్ కుమార్ ను 9885354200 నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

## బీజేపీలోకి నల్ల



### 5న పెద్దపల్లిలో జరిగే రాష్ట్ర అధ్యక్షుని సభలో చేరనున్న నల్ల మనోహర్ రెడ్డి

పెద్దపల్లి జోర్ధార్ ప్రతినిధి.

ఈ నెల 5న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరగనున్న కార్యకర్తల సమ్మేళనం కార్యక్రమం జరుగుతుంది.. జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు సమక్షంలో కండువా కప్పుకోనున్నారు. జూలపల్లి మండలానికి చెందిన నల్ల మనోహర్ రెడ్డి గత 20ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారు.పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. గ్రామాల్లో యువకుల్లో మంచి ఫాలోయింగ్ ఉండడంతో బీజేపీ కి పెద్దపల్లి నియోజకవర్గంలో మంచి ఊపు వచ్చే అవకాశాలు ఉన్నాయని చర్చ జరుగుతుంది. నల్ల బీజేపీ లో చేరికతో నూతనోత్సాహంతో పాటుగా రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ కి అదనపు బలం చేకూరుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## మాడవీధుల పురోగతిని పరిశీలించిన తెలంగాణా రాష్ట్ర దేవాదాయ స్థపతి

(హనుమ కొండ జోర్దార్ ప్రతినిధి ఆగస్టు2)






తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి శ్రీ వల్లీనాయగం,వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి మాడవీధులు పనులను పరిశీలించారు. కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థఅధికారుల అభ్యర్థన మేరకు వరంగల్ నగరానికి విచ్చేసి శ్రీ భద్రకాళీ దేవాలయ మాడవీధుల ప్రగతిని పరిశీలించి తమ సంతృప్తిని వ్యక్తపరిచారు. అనతి కాలంలోనే ఇంత వైభవంగా మాడవీధుల పనిని శరవేగంగా పూర్తిచేస్తున్నందుకు కుడా అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయానికి దక్షిణం వైపు మాడవీధుల నిర్మాణానికి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. కుడా అధికారులు వాటిని ఆమోదించి ఆలయ కార్యనిర్వహణాధికారి ద్వారా 9కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆమోదానికి వెంటనే పంపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోభద్రకాళి శేషు కార్పోరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, సురేందర్ ధర్మకర్తలు శ్రావణ్ కుమార్ రెడ్డి, సుగుణ,స్రవంతి,పూర్ణచందర్ సతీష్ ,ఆంజనేయులు ,వెంకటేశ్వర్లు ఆలయసూపరింటెండెంట్ అద్దంకి విజయకుమార్, కుడా పి.ఓ అజిత్ రెడ్డి, ఈ ఈ భీంరావు,డి.ఈ.ఈ.రఘుబాబు, ఏ.ఈ.ఈవరుణ్,తదితరులున్నారు.

## స్థిరాస్తి మార్గదర్శి పుస్తకావిష్కరణలో వక్తలు

### సంపూర్ణ రియల్ మార్గదర్శి ఈ పుస్తకం

(జోర్దార్ ప్రత్యేక ప్రతినిధి)



రియల్ ఎస్టేట్ రంగం పట్ల పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవడానికి "స్థిరాస్తి మార్గదర్శి" పుస్తకం ఎంతగానో దోహద పడుతుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. రియల్ ఎస్టేట్ నిపుణులు కుడికాల ఓం ప్రకాష్ రచించిన 'స్థిరాస్తి మార్గదర్శి' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నాగోల్ లోని తెలుగు అసెట్స్ కార్యాలయంలో జరిగింది. కొత్తగా స్థలం కొనాలన్నా, ఇల్లు కట్టుకోవాలన్నా, ఏదైనా అపార్ట్మెంట్ ఎంపిక చేసుకోవాలన్నా పేరుకు తగ్గట్టే ఈ పుస్తకం ఒక మార్గదర్శిగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరికి సులువుగా అర్థమయ్యే విధంగా పుస్తక రచయిత ఓం ప్రకాష్ జాగ్రత్తలు తీసుకున్నారని కొనియాడారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రచయితతో పాటు తెలుగు అసెట్స్ యూట్యూబ్ ఛానల్ శ్రీనివాస్ చీకటి, రియల్ ఎస్టేట్ నిపుణులు సామల అంజయ్య, సీనియర్ జర్నలిస్ట్ సప్తగిరి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

### ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

ముధోల్ జోర్దార్ ప్రతినిధి ఆగస్టు 2



బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. శుక్రవారం భైంసా లోని ఆయన నివాసం లో వసతి గృహ సంక్షేమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. హాస్టల్ లలో విద్యార్థుల సంఖ్య ను అడిగి తెలుసుకున్నారు. తక్కువ విద్యార్థులుంటే అందుకు కారణాలేంటో తెలుసుకొని విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో సంక్షేమ వసతి గృహాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు రోగాలు దరిచేరకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు. వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న పోస్టులు, సమస్యలపై ఆరా తీశారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పేద విద్యార్థులకు అండగా ఉండాలని సూచించారు. సమావేశంలో వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

## బండి కిరణ్ కు నివాళులర్పించిన ఆర్టిఐ నేత చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్

మొగుళ్ళపల్లి జోర్దార్ ప్రతినిధి, ఆగస్టు 2



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం శుక్రవారం రోజున ఆకినపల్లి గ్రామానికి చెందిన పశు వైద్యుడు బండి కిరణ్ గౌడ్ ఇటీవల హైదరాబాదులో కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందగా మృతుని, తండ్రి చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని, మృతుడి ఆత్మ శాంతి చేకూర్చాలని మృతుని చిత్రపటానికి పూలమాలవేసి చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ మొగుళ్ళపల్లి మండల కమిటీ సభ్యుడు గడ్డం రాజమౌళి గౌడ్, ఆర్టిఐ టేకుమట్ల మండల కమిటీ సభ్యుడు అడగాని జగన్మోహన్ రావు, సంపత్ రావు, యారా కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల మండల అధ్యక్షుని సన్మానించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి, ఆగస్టు 2



టేకుమట్ల మండలం నూతన వికలాంగుల అధ్యక్షుడు అమ్ముల కుమారస్వామిని జిల్లా కాంగ్రెస్ నాయకుడు మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ శుక్రవారం ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకుమట్ల మండల వికలాంగుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేయాలని ఆయన కోరారు. వికలాంగుల మండల అధ్యక్షుడు అమ్ముల కుమారస్వామి మాట్లాడుతూ మండలంలోని వికలాంగుల అందరికీ సంక్షేమ పథకాలను అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు. తనను సన్మానించిన జిల్లా నాయకులకు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్ ,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం ,మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్ ,ఉపాధ్యక్షుడు మాదం కొమురయ్య ,మండల కోశాధికారి, శాస్త్రాల కిరణ్ ,బోయిన మధుకర్ ,కుమార్ ,పోశాలు ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నబహు సాటే జయంతి వేడుకలు

ముధోల్ జోర్దార్ ప్రతినిధి ఆగస్టు 2



భైంసా పట్టణంలో లోక్షాహిర్ సాహిత్య రత్న అన్నాబహు సాటే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఉత్తంభాలే రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పేద మధ్యతరగతి కార్మిక కర్షకుల కోసం తన గళాన్ని విప్పుతూ పాటలు-రచనల ద్వారా సమాజంలో చైతన్యం తీసుకు వచ్చినటువంటి గొప్ప ప్రజానాయకుడు అన్నబహు సాటే అన్నారు. రష్యా దేశంలో తన విగ్రహం పెట్టే స్థాయిలో ఎదిగినటువంటి భారతదేశ ఏకైక నాయకుడు అన్నబహు సాటే అని ముంబై ని రాజధానిగా మహారాష్ట్రకు ఉండే విధంగా కృషి చేసినటువంటి ప్రజానాయకుడన్నారు. శివాజీ మహారాజ్ జీవిత చరిత్రను ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన కళాకారుడు. 20వేల మందితో ముంబై పట్టణంలో స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న యోధుడని పేర్కొన్నారు. కార్మికుల కోసం రోజుకు8 గంటల పని దినము తో పాటు కూలి రేటు గురించి పోరాడారన్నారు. ఈ విధంగా అన్నబహు సాటే పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు అన్నారు. భారతదేశంలో ఉన్నటువంటి ప్రతి గ్రామ గ్రామన పల్లెపలేనా గడప గడపలో అన్న బహుసాటే జయంతి వేడుకలను ఈ రోజు నుండి ఆగస్టు 31వ తేదీ వరకు జయంతి ఉత్సవాలను జరుపుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రబాన్ గణపతి, స్టాచు ఉపాధ్యక్షుడు నామత్కర్ దిగంబర్, ప్రధాన కార్యదర్శి గాయక్వాడ గంగాధర్, గోరేఖ శంకర్, చిలింకర్ గంగాధర్, అమృత్, నందు, సాయి చంద్, అడ్వకేట్ సుజిత్. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు తలోడ్ శ్రీనివాస్, బీసీ సంఘం జిల్లా నాయకులు సుంకేట పోశట్టి, గైక్వాడ్ సాయినాథ్, యువ నాయకుడు గైక్వాడ్ లాలు, పూజారి లక్ష్మణ్, సౌనా గణపతి, చిలిమ్కర్ దిగంబర్, షెల్కె ఆనంద్, గాడేకర్ బాబు, అంబేద్కర్ సంజు, గాడెకర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మెగా డయాగ్నొస్టిక్ సెంటర్

## యందు PRO గా పనిచేయుటకు

## అనుభవం కలిగిన వ్యక్తులు

## కావలెను.





KAKATIYA GROUP
HYDERABAD
SRI KAKATIYA
TECHNO SCHOOL
Christian Colony, PEDDAPALLY, Dist. Peddapally, Telangana.
CONGRATULATIONS
SSC-2025 TOPPERS
579
E. NITHYASRI
563
R. LASYA REDDY


SUNVALLEY HIGH SCHOOL
S.S.C. ఫలితాల్లో మళ్లీ అద్భుత విజయం!
స్థాపించిన మొదటి సంవత్సరం నుంచే విజయాన్ని
పరంపరగా కొనసాగిస్తున్న మా SUNVALLEY HIGH SCHOOL
ఈ సంవత్సరం కూడా 100% ఉత్తీర్ణతతో అద్భుత ఫలితాలను సాధించింది.
Congrats! Congrats!
మచ్చ హర్షిణీ - 576/600
HL.NO-212508100751
మనోజ్ ఆదిత్య రెడ్డి - 576/600
HL.NO-212508100408
ఎస్. లిఖ్షికా - 572/600
HL.NO-212508100182
జి. ఆశ్రిత - 569/600
HL.NO-212508100574
వి. సాయి వర్షిని - 568/600
HL.NO-212508100122
పీ. సహస్ర - 565/600
HL.NO-212508100755
500కి పైగా మార్కులు పొందినవారు: 21
మొత్తం విద్యార్థులు: 43 ఉత్తీర్ణత శాతం: 100%
2025-26 విద్యాసంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమయ్యాయి!
Sun Valley HIGH SCHOOL
JAYASHANKAR BHUPALPALLY
9100242129


SPR SCHOOL OF EXCELLENCE
RESIDENTIAL SCHOOL, YELLAPUR
16 YEARS OF EXCELLENCE
Congratulations to
SSC Achivers !
100% RESULTS
04 Above 580/600
13 Above 570/600
34 Above 560/600
56 Above 550/600
80 Above 540/600
98 Above 530/600
120 Above 520/600
143 Above 510/600
171 Above 500/600
271 Above 400/600
SPR SCHOOL OF EXCELLENCE
A/C & NON-A/C RESIDENTIAL CAMPUS
9246905445, 9296805445, 9246405445
YELLAPUR, HANUMAKONDA
www.sprresidentialschoolyellapur.com



MONTESSORI GROUP OF SCHOOLS
montessori
GROUP OF SCHOOLS
KATARAM BRANCH
Cell.No: 9390557718, 9390557719
13 YEARS OF EXCELLENCE
SSC-2025 లో విజయకేతనం
549 545 537
533 532 531
530 529 528
527 516 514
509 504 493
492 488 474
446 435 429
347
నర్సరీ నుండి 10వ తరగతి వరకు
అడ్మిషన్లు ప్రారంభమైనవి.
ధరిత్రి ఎరుగని ఫలితాలతో... చరిత్ర మార్చిన మాంటిస్సోరి
District Topper
1st
DISTRICT
586
AKULA VYSHNAVI
H.T.No 2508102092
574
J. KHRITHIKA
H.T.No 2508102012
562
CH. PAVANI
H.T.No 2508102260
554
K. SHOWRYA
H.T.No 2508102234
పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్య : 26
ఉత్తీర్ణులైన వారి సంఖ్య : 26
570 మార్కులకు పైన వచ్చిన విద్యార్థుల సంఖ్య : 2
560 - 569 మార్కుల మధ్య వచ్చిన విద్యార్థుల సంఖ్య : 1
550 -559 మార్కుల మధ్య వచ్చిన విద్యార్థుల సంఖ్య : 1
500 - 549 మార్కుల మధ్య వచ్చిన విద్యార్థుల సంఖ్య : 14
450 - 499 మార్కుల మధ్య వచ్చిన విద్యార్థుల సంఖ్య : 4
400 - 449 మార్కుల మధ్య వచ్చిన విద్యార్థుల సంఖ్య : 3
350 - 399 మార్కుల మధ్య వచ్చిన విద్యార్థుల సంఖ్య : 1
2025 పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అద్భుత విజయాలు సాధించి
అగ్రస్థానంలో నిలిచిన మా మాంటిస్సోరి విద్యార్థులకు
శుభాకాంక్షలు
మా ఈ విజయ పరంపర కొనసాగటంలో విద్యార్థుల యొక్క
తల్లిదండ్రుల, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాత్ర అపూర్వం.
వారందరికి మాంటిస్సోరి ఆత్మీయ అభినందనలు.
జోస్‌నెడుంతుండమ్
M.A(Pol), M.A(Pub.Admn), M.Ed.
100% Results


PARADISE
HIGH SCHOOL | Nursery to 10th Class
Proud Achievers of Paradise
Incredible Accomplishment in 10th Class Results
PARADISE HIGH SCHOOL
579
600
Best Wishes
St.GEORGE
INTERNATIONAL SCHOOL | CBSE with IIT/NEET
Pre KG to Grade XII | Cell: 89779 22604


VISION HIGH SCHOOL
(Day & Residential)
Rekurthi, Karimnagar
In Tenth Results...
VISION.... VICTORY
100% Results
"Learn.Lead.Shine.
The VISION Way !"
572
600
Rallabandi Akshith Reddy
H.T.No: 2513112855
HOSTEL FACILITY AVAILABLE
For More Information
9949029505


MEGA DIAGNOSTIC
CARING FOR HEALTH
24/7 SERVICE
Dr.Mandarapu Sampath
MBBS , MD Radiology (osm)
OUR SERVICES
• CT SCAN
• X-RAY
• 3D&4D ULTRASOUND
• ABDOMEN&PELVIS
• TIFFA
• COLOR DOPPLER
ADDRESS
KONDURI COMPLEX,
SURAKSHA HOSPITAL OPPOSITE,
BESIDE OF NEW GAYATRI BANK,
JAMMIKUNTA.
CELL: 8121254402
9676976612



SURYA SCHOOL
Nursery to 10TH
APRJC
STATE RANK
133/150 marks
15
D.MEGHANA
POLYCET
STATE RANK
118/120 marks
88
P.NILIMA
POLYCET
STATE RANK
117/120 marks
213
D.MEGHANA
APRJC
STATE RANK
113/150 marks
204
T.BHAVITHA
ADMISSION OPEN
8125999808 , 9490566769


SR Educational Academy
SR'S EXEMPLARY EXCELLENCE AND EXTRAORDINARY RESULTS IN SSC-2025, TELANGANA.
586
600
D.DEEKSHITH REDDY
Ht.No. 2513100052
Sr prime school
Jyothinagar,
karimnagar
586
600
S.SHIVA PRIYA
Ht.No. 2504105992
Sr .Digi school,Nirmal
585
600
S.MANASWINI
Ht.No. 2513101076
Sr.prime school
Jyothinagar,
karimnagar
SR digi SCHOOL
Experience a new joy of learning!
SR PRIME SCHOOL
START YOUNG. STAY AHEAD.
dimples
PRE-PRIMARY PROGRAM
TELANGANA • ANDHRA PRADESH • KARNATAKA


Matchless performance in SSC -2025 Examinations
Extremely proud of your achievement
STATE RANK
Hearty Congratulations!
Garrepalli Deva
H.T.No. 2513102156
587
100% Result
62% Above 500 Marks
DAY & RESIDENTIAL
IIT & NEET FOUNDATION
ADMISSIONS OPEN
Nursery to Grade 10
TRANSPORTATION FACILITY AVAILABLE
SOWGANI KOMURAIAH, CHAIRMAN
VIVEKANANDA VIDYANIKETHAN
EDUCATIONAL INSTITUTIONS
Bhagathnagar, Karimnagar.
Cell : 9652964964, 8099887766, 9885645904


జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల – చల్లూరు
10 వ తరగతి ఫలితాలలో విజయకేతనం
562
600
100 %
result
N. NIKHITHA
541
600
P.SAIBABA
539
600
S.VYSHALI
537
600
K.SHIVAJI
18 మంది 500 పైగామార్కులు సాధించి
హుజురాబాద్ నియోజకవర్గంలో టాప్‌లో నిలిచిన స్కూల్
మన చల్లూరు ఉన్నత పాఠశాల
అడ్మిషన్‌లు ప్రారంభమైనవి
Mobile No: 9848397102


SSC RESULT 2024-2025
576
600
KERALA E.M HIGH SCHOOL
DAY & RESIDENTIAL - JAMMIKUNTA CELL: 8185848717


VIDYODAYA SCHOOLS
Jammikunta, Karimnagar Dist. 9030115339, 9290079769
SSC-2025 పరీక్షా ఫలితాలలో విద్యోదయ విద్యార్థుల ప్రభంజనం
P.Eshwara Prasad
580
600
P.Tejasree 569 600
D.Ashritha 566 600
N.Nagaraju 562 600
V.Varshini 561 600
L.Sana 561 600
L.Abhiram 560 600
ADMISSIONS OPEN
550 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 12
500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 42

# డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదువుతూ సంపాదించండి







## డా. బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మిమ్మల్ని విజయపథంలో నడిపిస్తుంది!

ఉజ్వల భవిష్యత్తు కోసం కలలు కంటున్నారా? డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (BRAOU) విద్యను అభ్యసించడానికి, సంపాదించడానికి మరియు నాయకత్వం వహించడానికి సహాయపడుతుంది!

Dr. B.R. Ambedkar Open University (BRAOU), Retailers Association's Skill Council of India (RASCI)తో కలిసి స్టైఫండ్ ఆధారిత అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

- ప్రాక్టికల్ అనుభవం కోసం అప్రెంటిస్‌షిప్ పొందండి.
- మా విశ్వవిద్యాలయంలో చేరే విద్యార్థులు అప్రెంటిస్‌లుగా పనిచేస్తూ మొదటి నెల నుంచే నెలకు కనీసం రూ. 7,000 నుండి గరిష్టంగా రూ. 24,000 వరకు స్టైఫండ్ పొందవచ్చు.
- వయస్సు 18-27 సంవత్సరాలలోపు ఉండాలి. U.G. & P.G. విద్యార్థులూ అర్హులే.
- విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ www.braou.ac.in లేదా www.braouonline.inలో నమోదు చేసుకోండి.
- UG, PG కోర్సుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయి. విద్యావంతులుగా మారండి. ఆర్థిక పరిపుష్టిని సాధించండి.

**BRAOU launches Stipend based Apprenticeship Program (STEP) in collaboration with Retailers Association's Skill Council of India (RASCI).**

**Students can earn a minimum stipend of Rs.7,000 per month up to a maximum of Rs. 24,000 per month by working as apprentice. Age should be less than 27 years.**

వివరాలకు సంప్రదించండి. For more details contact:

Help Desk: **040-23680333 / 555** • Call Centre: **18005990101**

**online.braou.ac.in** • **www.braou.ac.in**

## INDUSTRY PARTNERS

BRAOU | braouofficial | braouofficial | braouofficial | braouofficial

# డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ



# మహిళా గర్వించు - వ్యాపారవేత్తగా ఎదుగు

**BRAOUతో మీ భవిష్యత్తును ఆవిష్కరించండి!**
**మహిళా వ్యాపారవేత్తగా ఎదగండి!**
**(WeHubతో అవగాహన కార్యక్రమం)**

WE HUB
Ideate. Implement. Inspire

డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో మీకు ఆసక్తి ఉన్న కోర్స్‌లో చేరండి.

**వినూత్న ఆలోచనలు మరియు నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకోండి.**

మహిళా పారిశ్రామికవేత్తల కోసం భారతదేశపు మొదటి ప్రభుత్వ ఇంక్యుబేటర్ అయిన WeHubతో కలిసి అవకాశాలు అందిపుచ్చుకోండి.
అందుకోసం మీ అభిరుచిని
విద్యతోపాటు ఇష్టమైన వ్యాపారంగా మార్చుకోండి!

**ఈ రోజే అప్లై చేసుకోండి**

వివరాలకు సంప్రదించండి.

Help Desk: **040-23680333 / 555** Call Centre: **18005990101**

**online.braou.ac.in** **www.braou.ac.in**

BRAOU | braouofficial | braouofficial | braouofficial | braouofficial

## డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ

A NAAC



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా అందరికీ విద్య

# సమత & నిపుణ ఫెలోషిప్‌లు

### సమత ఫ్రీషిప్

ఆదివాసీ, ప్రాచీన తెగలు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు మరియు శారీరక వికలాంగులు / దివ్యాంగులకు ఉచిత విద్య.

### నిపుణ ఫెలోషిప్‌లు

వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, వృత్తి శిక్షణ మరియు భాషా అభ్యసనం కోసం పూర్తిగా ఉచితంగా నిధులు సమకూర్చబడతాయి.

**మీ విద్యా ఖర్చులను BRAOU భరిస్తుంది!**

**మీ జీవితాన్ని మార్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారా? అయితే మాతో చేరండి.**

వివరాలకు సంప్రదించండి

Help Desk: **040-23680333 / 555**

Call Centre: **18005990101**

**online.braou.ac.in**

**www.braou.ac.in**

BRAOU | braouofficial | braouofficial | braouofficial | braouofficial

# డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ

NAAC A

# విద్యార్థులకు ఉపాధి అవకాశాల మార్గం

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రయాణం

- డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వినూత్న కోర్సుల రూపకల్పన
- అందుబాటులోకి స్టైఫండ్-ఆధారిత విద్య
- WeHubతో కలిసి మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా రూపకల్పన
- స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్‌స్టిట్యూట్‌తో కలిసి స్వల్పకాలిక వృత్తి కోర్సులు
- సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) సహకారంతో కార్మిక కుటుంబాలకు వృత్తి శిక్షణ
- ఆదివాసీ, ప్రాచీన గిరిజనులకు 'సమత' ఫ్రీషిప్‌లు & 'నిపుణ ఫెలోషిప్‌లు' - ఉచిత విద్య

SCCL RASCI Retailers Association's Skill Council of India WE HUB

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం రెగ్యులర్ కోర్సులతోపాటు వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళ్తోంది. యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ కొత్త ప్రోగ్రామ్స్‌కు రూపకల్పన చేశారు. వీటి ద్వారా విద్యార్థులకు వృత్తి నైపుణ్యాలతోపాటు పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అందుకే యూనివర్సిటీ ఈ ప్రోగ్రామ్స్‌ను అందిస్తున్నది. ప్రభుత్వ సంస్థ WeHub ద్వారా We-Enable కార్యక్రమం ద్వారా మహిళలను ఆర్థికంగా అభివృద్ధిలోకి తెచ్చి విద్యార్థి దశలోనే మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని యూనివర్సిటీ అధికారులు సరికొత్త కోర్సులను రూపొందించారు. అదేవిధంగా రిటైలర్స్ అసోసియేషన్స్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (RASCI) సహకారంతో యూనివర్సిటీ డిగ్రీ చదువుతూనే ఆయా సంస్థల్లో పని చేస్తూ ఉద్యోగం పొందే అవకాశాలను రూపొందించింది. విద్యార్థినీ విద్యార్థులు 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయస్సుగలవారు ఈ ప్రోగ్రామ్‌కు అర్హులు.

వీటితోపాటు సమత ఫ్రీషిప్ ద్వారా ఆదివాసీలు, ప్రాచీన గిరిజనులు, ట్రాన్స్‌జెండర్లకు, శారీరక వికలాంగులు మరియు దివ్యాంగులకు ఉచిత విద్యను విశ్వవిద్యాలయం అందించబోతుంది. ఆ పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి...

### స్టైఫండ్ ఆధారిత విద్య

స్టైఫండ్ ఆధారిత విద్యా కార్యక్రమం (STEP) ద్వారా మా అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులను అప్రెంటీస్‌షిప్‌ల ద్వారా అమూల్యమైన చదువుతోపాటు ఆచరణాత్మక అనుభవాన్ని పొందటానికి దోహదపడుతుంది. దీనికోసం రిటైలర్స్ అసోసియేషన్స్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (RASCI) సహకారంతో యూనివర్సిటీ ఈ అవకాశాన్ని కల్పిస్తున్నది. 18 - 27 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థులు ఈ ప్రోగ్రామ్‌కు అర్హులు. నెలకు కనిష్ఠంగా రూ. 7,000 నుండి గరిష్ఠంగా రూ. 24,000 వరకు పొందవచ్చు.

### మహిళా విద్యార్థినులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

మహిళలను వృత్తి నైపుణ్యంవైపు నడిపించడానికి ప్రభుత్వ సంస్థ WeHubతో కలిసి We-Enable కార్యక్రమాన్ని రూపొందించింది. ఏటా 2,000 మంది మహిళా విద్యార్థులను సమస్యలను పరిష్కరించేవారుగా, ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దాలని యూనివర్సిటీ లక్ష్యంగా పెట్టుకున్నది.

### గ్రామీణ మరియు గిరిజన విద్యార్థులకు స్వల్పకాలిక వృత్తి కోర్సులు

వ్యూహాత్మక నైపుణ్య సహకారాలు అందించే భాగస్వామ్యాల ద్వారా మేము మా పరిధిని విస్తరిస్తున్నాం. అందులో భాగంగా స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్‌స్టిట్యూట్‌తో ద్వారా ఏటా 5,000 మంది గ్రామీణ మరియు గిరిజన విద్యార్థులకు స్వల్పకాలిక వృత్తి కోర్సులను అందించబోతున్నాం.

### కార్మిక కుటుంబాలకు వృత్తి శిక్షణ

తెలంగాణలోని పారిశ్రామిక ప్రభుత్వ రంగ సంస్థలను భాగస్వాములుగా చేసుకుని కార్మికులు వారి కుటుంబాలకు వృత్తి శిక్షణ ఇచ్చే దిశగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) సహకారంతో ప్రతి సంవత్సరం 10,000 మంది అభ్యర్థులను విద్యా వికాసంవైపు నడిపించాలనుకుంటున్నాం. రాబోయే దశాబ్దంలో లక్ష కుటుంబాలకు ఉన్నత విద్యావకాశాలు అందించాలన్నది మా సంకల్పం.

### 'సమత' ఫ్రీషిప్‌లు & నిపుణ ఫెలోషిప్‌లు

సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం కోసం 'సమత' ఫ్రీషిప్‌లు & నిపుణ ఫెలోషిప్‌లు ఇవ్వబోతున్నాం. సమత ఫ్రీషిప్ ఆదివాసీలు, ప్రాచీన గిరిజనులు, ట్రాన్స్‌జెండర్ ప్రజలు, శారీరక వికలాంగులు మరియు దివ్యాంగులకు ఉచిత విద్యను అందించబోతున్నాం. ఇప్పటివరకు దేశంలో ఏ విశ్వవిద్యాలయం కూడా ఈ ప్రయత్నం చేయలేదు. దీనివల్ల తెలంగాణలో ట్రాన్స్‌జెండర్‌లతోపాటు దివ్యాంగులు, గోండు కోయ, చెంచు ఆదివాసులు ఎలాంటి ఫీజు లేకుండా ఉన్నత చదువులు చదువుకునే అవకాశం ఉంటుంది.


మరిన్ని వివరాలకు సంప్రదించండి:

**Help Desk: 040-23680333 / 555**

**Call Centre: 18005990101**

online.braou.ac .in www.braou.ac.in